06ATP27_06ATP27.qxd 02-08-2024 PM 10:30 Page 1



## పంట వేసిన వాళ్లకే ఈ క్రాప్ బుకింగ్.. ఏఓ.ఉదయ్

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని, పలు గ్రామాలలో పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఉ దయ్ శుక్రవారం సందర్శించారు. ఇందులో భాగంగా వర్షాధార పంటలైన ఆముదం, కంది, వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉదయ్ మాట్లాడుతూ.. పంట సాగు చేసిన ప్రతి పంట ఈ క్రాప్ బుకింగ్ ద్వారా నమోదు చేసుకోవాలని, రైతులకు సూచించారు. రైతులు ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవడానికి దరఖాస్తు ఫారం, ఆధార్‌కార్డు జిరాక్స్, వన్ బి, పట్టాదార్‌పాసు పుస్తకం జిరాక్స్, ఫోన్ నెంబర్, వీటిని తీసుకొని రైతు సేవ కేంద్రంలోనికి వెళ్లి ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవడం వల్ల రైతులకు, క్రాప్ ఇన్సురెన్స్, పంట కొనుగోలు వరకు ఉపయోగం, ఇన్‌పుట్ సబ్సిడి, మొదలగు వీటన్నింటికీ ఉపయోగపడుతుందని, మండల వ్యవసాయ అధికారి ఉదయ్ తెలియజేశారు.

## తల్లిపాలతోనే బిడ్డకు రోగనిరోధక శక్తి

**- డిప్యూటీ డిఎంహెచ్ఓ సెల్వీయ సల్మాన్**

ధర్మవరం, ఆగస్టు 2 ప్రభాతవార్త

తల్లిపాలతోనే బిడ్డకు రోగ నిరోధక శక్తి లభిస్తుందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ సాల్మాన్ అన్నారు. శుక్రవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు గర్భవతులకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బాలింతలకు, గర్భవతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సెల్వియా సాల్మాన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు పూర్తి ఆరోగ్యాన్ని అందిస్తుందని, అదే ఒకే ఒక జీవనాధారం అవుతుందని తెలిపారు. తల్లిపాలకు సరిరావు ఇతర పాలు అని తల్లిపాలను ఏ విధంగా తక్కువగా చూడరాదని మీ బిడ్డలకు ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని ఇచ్చేది ఒక్క తల్లిపాలేనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్లు నజీర్, శైలజా, వెంకటేషులు, హరి శ్రీనివాస్, హెల్త్ కౌన్సిలర్, వెంకటరమణమ్మ, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి వేడుకలు



అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆషాఢ మాసం కావడంతో రత్నగిరితోపాటు అగళి మారెమ్మ దేవతకు వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. దేవ ఇమూల విరాట్‌లను వివిధ రకాల పూలతో అలంకరించారు. ఆషాఢ మాసం బోనాలు (దీపాల)ను మహిళలు ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. ముఖ్యంగా గన్నేరు పూలతో అలంకరించి మారెమ్మ, మహాలక్ష్మిదేవతల చుట్టూ ప్రదక్షిణలు చేయడం ఆ గన్నేరు పూలను దేవిపై వేయడం ఆనవాయితీ. మహామంగళ హారతి, కుంకుమార్చన అనంతరం ఆలయంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## నాయీబ్రాహ్మణుల సంఘం సమస్యల కోసం పోరాటం

**- జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు**

అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు, హాజరైన కమిటీ సభ్యులు

జిల్లాలో నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పోరాటానికి నిరంతరం కృషి చేస్తామని జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామాంజినేయులు తెలిపారు. అగళిలో జరిగిన నియోజకవర్గ స్థాయి నాయీబ్రాహ్మణుల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నాయీబ్రాహ్మణులు సమస్యలపోరాటానికి పోరాడుతున్నా పట్టించుకునే వారు లేరని నాయీ బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చే వరకు పోరాటం ఆగదన్నారు. నాయీబ్రాహ్మణులను వృత్తిపరంగా కించ పరిస్తే సంఘం ఊరుకోదన్నారు. నాయీబ్రాహ్మణుల రాజకీయ, సాంఘీక, ఆర్థిక అభివృద్ధికి కమిటీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామాంజినేయులు సాధికారిక అధ్యక్షులు బిబాస్ రామాంజినేయులు, హిందూపురం గౌరవాధ్యక్షులు నరసింహమూర్తి, బిఎల్.మంజునాథ్‌లు పాల్గొన్నారు.

## తక్షణం ప్రభుత్వం భూ పంపిణీ చేయాలి

**- అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి- వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు**



మాట్లాడుతున్న నాయకులు

సోమందేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమందేపల్లిమండల కేంద్రంలో భూ సమస్య-ప్రాధాన్యత-వివిధ రాజకీయ పార్టీల వైఖరి అనే అంశం మీద జిల్లా సదస్సు సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ప్రవీన్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతకు ముందు వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు అచ్చమ్మ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్రప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు పేదలకు ఒక ఎకర భూమి పంచలేదని, సంక్షేమ పథకాలు పేదలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే.. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల పేదల అసైన్డ్ భూములు, సాగులో ఉన్నన భూములు అన్యాక్రాంతం అయినాయని వీటిని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి తక్షణం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవానలి, కోనే రంగారావు కమిటీ సిఫారసును అమలు పరుస్తూప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమిని ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రతి ఎకరాకు సాగునీటిని ఇచ్చి అభివృద్ధికి పాటుడాలని, ప్రస్తుతం ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తే సరిపోదు అసైన్‌మెంట్ చట్ట సవరణను కూడా రద్దు చేసి, రాష్ట్ర వ్యాప్తంగా 2003 సంవత్సరం నుంచి పేదల సాగుభూములు ఇండ్ల స్థలాల కోసం పోరాడుతున్నారన్నారు. ఈ పోరాట క్రమంలో గత ప్రభుత్వం పేదలు నాయకులపై వందలాది అక్రమ కేసులు బనాయించి రౌడీ షీటర్లుగా బెదిరింపులకు పాల్పడింది. తక్షణం కేసులు రద్దు చేసి పేదల సాగు, అనుభవంలో ఉన్న భూములు, ఇండ్ల స్థలాలకు హక్కులు కల్పించానలి డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పేదలు సంవత్సరాల తరబడి సాగు భూములు, ఇండ్ల స్థలాలు ఆర్ అండ్ బి ప్యాకేజ్ కోసం దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, వెంకటరాముడు, స్వర్ణలత, వెంకట లక్ష్మిమ్మ, నార్సింపల్లి ఆంజినేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి గౌతమి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు హనుమయ్య, రమణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, స్థానిక సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు నిర్వహించాలి

**- మేజర్ పంచాయతీ అత్యవసర సమావేశంలో వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్ - 6 నెలల క్రితం వేసిన రోడ్లన్నీ ధ్వంసమయ్యాయని ఫోటోలు ప్రదర్శిస్తూ నిరసన - సమావేశానికి వచ్చి సంతకం పెట్టి వెళ్లిపోయిన ఉప సర్పంచ్ జి.వన్నప్ప**



పంచాయతీ అత్యవసర సమావేశంలో ఉరవకొండలో ఇటీవల వేసిన సీసీ రోడ్డు గుంతకలు పడ్డాయని ఫోటోలు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న 9వ వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

పట్టణంలో జరిగిన సీసీ రోడ్ల నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ అధికారులతో తనిఖీలు చేయించాలని టీడీపీ మద్దతుదారైన 9వ వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం జరుగగా ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వార్డు సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్ పట్టణంలోని భక్త మార్కెండేయస్వామి గుడి ముందు, పోలీస్ స్టేషన్ వద్ద నుండి వీరశైవ నగర్ రోడ్డు, పోలీస్ స్టేషన్ పక్కన, గ్యాస్ గోదాము రోడ్డు తదితర రోడ్ల పోటోలను ప్రదర్శిస్తూ రోడ్లు వేసి 6 నెలలు కూడా గడవకముందే గుంతలుపడి కంకరతేలి ధ్వంసమయ్యాయని ప్రజాధనం లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయిందని నిరసన తెలిపారు. ఈ రోడ్లకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించవద్దని పట్టణంలో జరిగిన సీసీ రోడ్ల నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ అధికారులచే తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేయగా టీడీపీ మద్దతుదారుడైన 17వ వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్ స్వరం కలిపారు. పట్టణంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద 5 కోట్ల రూపాయలు వచ్చాయని చెప్పారని అందులో 2 కోట్ల రూపాయలతో పనులు జరిగాయని పాలకవర్గం చెప్పిందని ఆ పనులు ఎక్కడెక్కడ జరిగాయి, పనులు ఎవరు చేశారో చెప్పాలని వార్డు సభ్యుడు చేజాలప్రభాకర్ కోరగా జాబితాఇస్తామని కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. పంచాయతీలో జనరల్ ఫండ్ ఎంత ఉందని ప్రశ్నించగా దాదాపు 3 లక్షల రూపాయలు ఉండోచ్చని కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. జూలై 30వ తేదీని నిర్వహించిన సీల్డు కవర్ టెండర్ల ద్వారా పంచాయతీకు 27 లక్షల రూపాయల ఆదాయం సమకూరిందని ఆయన వివరించగా సభ్యులు ఆమోదించారు. కాగా సమావేశానికి హాజరైన ఉప సర్పంచ్ జి.వన్నప్ప హాజరు పట్టికలో సంతకం పెట్టి వెళ్లిపోవడం విశేషంగా చెప్పాలి.

## ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూలతపై టీడీపీ ఎస్సీసెల్ సంబరాలు

**- భారీ ప్రదర్శన, సీయం, డిప్యూటీ సీయం, మినిస్టర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం**



ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిన క్రమంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో సంబరాలు జరుపుకుంది. ఎస్సీ సెల్ అధ్యక్షుడు యం.వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సీలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి భారీ ప్రదర్శనగా క్లాక్‌టవర్ కూడలికి చేరుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి కవితా హోటల్ కూడలిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి సుప్రీం కోర్టు తీర్పు భారీ ఊరటనిచ్చిందన్నారు. వర్గీకరణ అమలైతే మాదిగ బిడ్డలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడి జీవన ప్రమాణాలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు సింగాడి సరస్వతమ్మ, వార్డు సభ్యుడు యం.రామాంజినేయులు, ఎం.రాజు, కౌకుంట్ల రవి, ఎం.రామకృష్ణ, సురేష్, చెన్నప్ప, గంగాధర్, పెద్దన్న, చంద్ర, మల్లికార్జున, టీడీపీ నాయకులు మాదినేని రామాంజినేయులు, ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, వి.సుంకరత్నమ్మ, పి.రాజేష్, యేళ్ల తిమ్మప్ప, శంకర సుదర్శన్, సుంకన్న, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు కార్డులున్న వారికి ప్రభుత్వ పథకాలవల్ల లబ్ధి

**-కౌలు రైతులతో సమావేశంలో మండల వ్యవసాయాధికారి జి.శుభకర్**

**-వెలిగొండ గ్రామంలో కంది పంట పరిశీలించి రైతులకు సూచనలు**

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త



కౌలు రైతులతో సమావేశంలో సూచనలు చేస్తున్న ఏవో జి.శుభకర్

కౌలు రైతు కార్డులున్న కౌలు రైతులకు మాత్రమే ప్రభుత్వం అమలు చేసే పథకాలవల్ల లబ్ధి, ప్రయోజనాలు చేకూరుతాయని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ సూచించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని తనిఖీచేసి గ్రామానికి చెందిన కౌలు రైతులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కౌలు రైతులు గ్రామ రెవిన్యూ అధికారులను సంప్రదించి కౌలు రైతు కార్డులను పొందాలని కోరారు. ఈ సందర్బంగ గ్రామంలో సాగులోవున్న కంది పంట పొలాలను పరిశీలించిన ఏవో వర్షాభావ పరిస్థితుల్లో పంటను రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది లీల రైతులు పాల్గొన్నారు.

## రైలు నుండి పడి విద్యార్థి మృతి

గుత్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త : గుత్తి జిఆర్‌పి పరిధిలోని వేములపాడు – జూటూరు నడుమ ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు రైలు నుండి కిందపడి మృతి చెందినట్లు జిఆర్‌పి ఎస్ఐ నాగప్ప తెలిపారు. బుక్కరాయసముద్రం మండలం రేకులకుంట గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్ (18) అనే విద్యార్థి విజయవాడలో ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. విజయవాడకు వెళ్లేందుకు తాను రైలులో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జిఆర్‌పి ఎస్ఐ తెలిపారు.

## పింగళి వెంకయ్య దేశ భక్తి నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

**-ఉరవకొండలో ఘనంగా జాతీయ జండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి**



పింగలి వెంకయ్య చిత్రపటానికి పూజలుచేసి నివాళులర్పిస్తున్న పంచాయతీ పాలకవర్గం

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య దేశభక్తి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ అన్నారు. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పింగళి వెంకయ్య జయంతి వేడుకలు పంచాయతీ ఎలక్ట్రీషియన్ గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేసిన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రీషియన్ గోపాల్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య అధ్యాపకుడు, రచయిత, భూవిజ్ఞాన శాస్త్రవేత్త, విద్యావేత్త, వ్యవసాయవేత్త, బహుబాషావేత్తని ఆయన 1876 ఆగస్టు 2న జన్మించారన్నారు. పింగళి వెంకయ్య రూపొందించిన జండా 1947 జూలై 22న జరిగిన రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతమున్న రూపంలో ఆమోదించబడిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనియన్ అధికారి బి.కోదండరామిరెడ్డి, వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, మీనుగ రవి, వేల్పు వాసుదేవుడు, ముష్కిన్‌సాబ్, బానుబేగం, బోయ పద్మావతి, నీలూరి రత్న కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు చౌడేశ్వరిదేవి అమ్మవారి జయంతోత్సవం

**- సర్వాంగ సుందర్బంగా ముస్తాబవుతున్న ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయం**

**- విశేష పూజల్లో భక్తులు పాల్గొనాలని కోరిన ఆలయ ధర్మకర్త కొత్త శరత్**



అమ్మవారి మూలవిరాట్

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

పట్టణంలోని కెనరా బ్యాంకు సమీపంలో గల ప్రసిద్ధ ఉరగాద్రి రామలింగ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం ఆషాఢ అమావాస్య 4న ఆదివారం జరిగే జయంతోత్సవాలకు సర్వాంగ సుందర్బంగా ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొత్త శరత్ విలేఖరులతో మాట్లాడుతూ జయంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెల్లవారుజాము నుండి ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభి షేకాలు, అలంకరణ, పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అమ్మ దర్శనం వెయ్యిజన్మల పుణ్య ఫలమని అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని అన్నారు. మధ్యాన్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు.

## వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టించుకోండి..వినియోగించుకోండి

**- ఓడీఎఫ్ సర్వే తనిఖీలో ఈఓఆర్డీ పి.చంద్రమౌళి**

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త



ఉరవకొండలో ఓడీఎఫ్ సర్వేను తనిఖీ చేస్తున్న ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి

వ్యక్తిగత మరుగుదొడ్లను కట్టించుకోవాలని, ఇదివరకే కట్టించుకొని ఉంటే వాటిని తప్పక వినియోగించుకోవాలని బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదని ఈఓఆర్డీ పి.చంద్రమౌళి సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్, మండల పరిషత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉరవకొండ పట్టణంలో జరిగిన ఓడీఎస్ సర్వేను ఆయన తనిఖీ చేశారు. సర్వే సిబ్బంది ఓడీఎస్ సర్వేలో భాగంగా ఎవరికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి, మరుగుదొడ్లు లేనివారు ఎవరు, ఉన్నా వినియోగించుకోకుండా నిరుపయోగంగా వదిలేసిన వారి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ యం.జయప్రకాష్‌గౌడ్, సచివాలయ-4 పంచాయతీ కార్యదర్శి వంశీ, సచివాలయం-3 ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం ఆసుపత్రికి వెళ్లి వృద్ధుడికి పింఛన్ అందజేత

**- లత్తవరం పంచాయతీ కార్యదర్శి ఆశీర్‌బాబుకు అభినందనల వెల్లువ**



వృద్ధుడికి పింఛన్ అందిస్తున్న లత్తవరం పంచాయతీ కార్యదర్శి ఆశీర్‌బాబు

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లత్తవరం గ్రామానికి చెందిన వృద్ధుడు బి.పోలేరప్పకు లత్తవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆశీర్‌బాబు శుక్రవారం వృద్ధాప్య పింఛన్ అందజేశారు. వృద్ధుడు గ్రామంలో లేడని అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్న విషయం తెలియగానే తన సొంత ఖర్చుతో అనంతపురం చేరుకొని ఆసుపత్రిలో వృద్ధుడికి పింఛన్ అందించగా అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపగా గ్రామస్థులు అభినందించారు.

## నాయీబ్రాహ్మణుల నూతన కమిటీ ఎంపిక

అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం నాయీబ్రాహ్మణుల సమావేశం శుక్రవారం మండల కేంద్రమైన అగళిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామాంజినేయులు సాధికారిక అధ్యక్షులు బిబాస్ రామాంజినేయులు, హిందూపురం గౌరవాధ్యక్షులు నరసింహమూర్తి, బిఎల్.మంజునాథ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అగళి మండల నూతన నాయీబ్రాహ్మణ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అగళి మండలం నాయీబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులుగా యోగా నరసింహయ్య, సత్యనారాయణలను, అధ్యక్షులుగా శశికాంత్, ఉపాధ్యక్షులుగా సురేష్, కార్యదర్శిగా రంగనాథ్, జాయింట్ సెక్రెటరీగా నవీన్‌కుమార్, గౌరవ సలహాదారులుగా కృష్ణమూర్తి, కోశాధికారిగా నగేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ..సంఘం సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## జూదరులు అరెస్టు

అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆర్‌జె హళ్లి పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్న ఆరు మందిని ఎస్ఐ వీరేష్, సిబ్బంది అరెస్టు చేసి జూదరుల నుంచి రూ.5,270 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో పేకాట జూదం, హెడ్డు, బొరుసు, మట్కా ఆన్‌లైన్ గేములతోపాటు ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యం వ్యాపారులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రేషన్ పంపిణీ ప్రారంభం చేసిన నాయకులు



డీలర్ షాపు ప్రారంభిస్తున్న దృశ్యం

అమరాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని హేమావతి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లమారనపల్లి గ్రామంలో నూతనంగా ఎంపికైన డీలర్ షాపు ద్వారా నిత్యావసరసరుకులు పంపిణీని మండల కన్వీనర్ గణేష్, స్థానిక నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ పంపిణీ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు తిప్పన్న, మాజీ సర్పంచు కుమారస్వామి, ఎస్సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘు, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్, టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, ఎంపిటిసి ఓంకారప్ప, మాజీ ఎంపిటిసి శివకుమార్, గౌడరంగప్ప, కృష్ణమూర్తి, బూత్ ఇన్‌చార్జ్‌లు ఓబుళరాజు, శ్రీనివాసయాదవ్, బిసి సెల్ మంజునాథ్, డీలర్ తిరులమ, చిక్కన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలి

గుంతకల్లు, ఆగస్టు 2 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్ బాబు, శివారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జీపుజాత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం జీపుజాత పట్టణానికి చేరుకోవడంతో పట్టణ శివారులోని కెజిబివి విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్‌లో వున్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ హాస్టళ్లలో పాతబడిన భవనాలు మరమ్మతు చేసి నూతన భవనాలు నిర్మించాలన్నారు. ఉన్నత చదువులకు ఇబ్బందిగా మారిన జిఒ 77ను రద్దు చేయాలని కోరారు. ఈ నెల 6వతేదీన సమస్యల పరిష్కారం జిల్లా కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, రాష్ట్ర సమితి సభ్యులు సాయిస్వరూప, నాయకులు రాధ, జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటనాయక్, ఉపాధ్యక్షులు నరసింహు, వంశీ, వినోద్‌కుమార్, శివమణి, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షనీయం

**-వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్**



వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్

అమరాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ఏబిసిడి వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ప్రకటించిన తీర్పు హర్షనీయమని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, అమరాపురం సర్పంచు వాగేష్ హర్షం వ్యక్తం చేశారు. మాదిగ దండోరా నాయకులు ఎన్నో ఏళ్లగా ఉద్యమాలు చేయడంతో దీని ఫలితంగానే తీర్పు వెలువడిందన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం అంకితమైన మరి ముఖ్యంగా వర్గీకరణ కోసం ప్రాణత్యాగాలు చేసిన వారికి వర్గీకరణ ఉద్యమంలో వున్న నాయకులు, మేధావులకు, ఉద్యోగులకు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా ఉద్యమంలో పాల్గొని ఏబిసిడి వర్గీకరణకు సుప్రీంకోర్టు ద్వారా విజయం సాధించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియచేశారు.

## 99 శాతం ఫించన్ల పంపిణీ పూర్తి

అమరాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త



ఫించన్లు పంపిణీని పరిశీలిస్తున్న అధికారులు

మండలంలో ఫించన్ల పంపిణీ 99 శాతం పూర్తయినట్లు ఎంపిడిఒ భాస్కర్, మండల ప్రత్యేక అధికారి నరసింహమూర్తిలు తెలిపారు. మండలంలో 11 గ్రామ పంచాయతీల కు గాను 15 గ్రామ సచివాలయాలు వున్నట్లు 123 మంది సచివాలయం ఉద్యోగులు దాదాపు 8654 మంది ఫించన్‌దారులకు శుక్రవారం నాటికి 99 శాతం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తి చేసినట్లు వారు వివరించారు. దాదాపు 3,67,75,000 రూపాయలు ప్రభుత్వ ఫించన్ల పంపిణీకి నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు.

## నిత్యావసర సరుకులు అందజేత

శెట్టూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు శెట్టూరు మండలం పెరుగుపాళ్యంపంచాయితీ పర్లచేడు గ్రామంలో చౌకధరల దుకాణంలో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ.. డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సమయానికి నిత్యవసర సరుకులను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టిఆర్ తిపేస్వామి, జిల్లా అధికార ప్రతినిధి పి.రామరాజు, ఓబుళపతి, సిద్దారెడ్డి, సంజీవరెడ్డి,రాజశేఖర్, గోపాల్, చిత్తయ్య, రఘు, రాధాకృష్ణ, మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు క్రాప్ బుకింగ్ చేసుకోండి

అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త



ఉద్యోగులతో సమీక్షిస్తున్న ఏఓ

ప్రతి రైతు ఏఏ పంటలు సాగు చేశారో అనే విషయాన్ని ఆయా పంచాయితీ పరిధి లోని వ్యవసాయ ఉద్యోగులకు సమాచారం ఇచ్చి పేర్లను నమోదు చేయించాలని వ్యవసాయ అధికారి శేఖర్‌నాయక్ తెలిపారు. మండలంలోని అన్ని సేవా కేంద్రం అధికారులతో ఏఓ సమీక్ష నిర్వహించారు. 2024 ఖరీఫ్‌కు సంబంధించి రైతులు తమకు సంబంధించి అధికారులను సంప్రదించి ఆధార్‌కార్డుతోపాటు పట్టాదారు పాసుపుస్తకం, ఫోన్ నెంబర్లతో పంట వేసిన రైతు సోదరులంతా వెళ్లి నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గమనించి ఈ పంట నమోదు చేసుకోవాలని ఏఓ తెలిపారు.

05ATP02_05ATP02.qxd 02-08-2024 PM 11:38 Page 1



# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష - సిడిపిఓ వరలక్ష్మి

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 2, ప్రభాతవార్త : బిడ్డ ఆరోగ్యంగా పెరిగేందుకు తల్లిపాలు శ్రీరామరక్షలా పనిచేస్తాయని సిడిపిఓ వరలక్ష్మి తల్లులకు సూచించారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను సూపర్‌వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో చంటిపిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ వరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. ముర్రు పాలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉడడంతోపాటు ఎన్నో పోషక విలువల ఉంటాయన్నారు. 0-6నెలలు వరకూ తల్లిపాలను మాత్రమే తాగించాలన్నారు. 6 నెలలు నిండిన తరువాత అనుబంధపోషకాహారంతో పాటు తల్లిపాలు కూడా ఇవ్వాలన్నారు. పాలు ఇవ్వకపోతే తల్లులు బ్రెస్ట్ క్యాన్సర్‌కు గురిఅయ్యే ప్రమాదం ఉందన్నారు. తల్లి పాలు క్రమం తప్పకుండా తాగే పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా బలిష్టంగా తయారవుతారని సూచించారు.

తల్లిపాలు ముద్దు డబ్బాపాలు వద్దు.... తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష.... ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా.... అంటూ నినాదాలు చేస్తూ వీధుల్లో ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్త నాగవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు జయమ్మ, కళావతి, అఖీలాబి, సహాయకురాలు నాగలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.



ర్యాలి నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

# శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి అన్నాభిషేకం

## - శాకాంబరీదేవిగా దర్శనమిచ్చిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరాలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి శుక్రవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నాభిషేకము నిర్వహించారు. ఆషాడమాసం బహుళ త్రయోదశి ఆరుద్రనక్షత్రం, మాస శివరాత్రిని పురస్కరించుకుని రాష్ట్రం మన గ్రామంలో ఎలాంటి అతివృష్టి, అనావృష్టి లేకుండా పాడిపంటలు, ధనధాన్య సంవృద్ధితో సకల జనులకు అయురారోగ్య ఐశ్వరాలు కలగాలని సంకల్పిస్తూ శ్రీబుగ్గరా మలింగేశ్వరస్వామికి అన్నాభిషేకము, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని శాకాంబరిదేవిగా అలంకరించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, చంద్రశేఖ ర్‌శ ర్మ, మహేష్‌స్వామి, నందుస్వామి, రవిశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ పివి ఎస్ ఆంజనేయులు, కమిటీ సభ్యులు రమేష్, అంబటి రాఘవేంద్రారెడ్డి, హరిప్రసాద్, తదితరులు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం గణపతిపూజ, పుణ్యాహావాచనము, మండపారాధన, మహాన్యాస పారాయణం, అమ్మవారి పంచలోహ విగ్రహానికి పంచామృతాభిషేకము, స్వామివారికి పంచామృతాభిషేకము, స్వామివారికి అన్నాభిషేకము, మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, స్వామివారికి ప్రదోష పూజల, దశవిధ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని. అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీపార్వ తీపరవే శ్వరుల ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామకృష్ణశర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించిన దృశ్యం



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని కూరగాయలు, పండ్లతో అలంకరించిన దృశ్యం



ఆలయంలో పూల మాలలతో అలంకరించిన దృశ్యం

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో రోగనిరోధకశక్తి అధికం

## - జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సనావుల్లా

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 2, ప్రభాతవార్త : సహజ సిద్ధంగా ప్రకృతిలో లభ్యమయ్యే వ్యర్థాలతో భూమిని సత్తువచేసి, చీడ పీడల నివారణకు కషాయాలను పిచికారి చేసి పండించిన పంట ఉత్పత్తులు ఆహారంగా తీసుకుంటే మనుషుల్లో రోగనిరోధకశక్తి పెరిగా ఆరోగ్యంగా ఉంటారని జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సనావుల్లా తెలియచేశారు. మండల పరిధిలోని డబురువారిపల్లి పంచాయితీ బత్తినిపల్లిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిని అనుసరించి రైతు శ్రీనివాసులు సాగు చేసి ఏ గ్రేడ్ నమూనా 7 రకాల కూరగాయలు, మొక్కజొన్న, సజ్జ మరో రైతు అక్కులప్ప సాగు చేసిన ఏటిఎం నమూనా వేరుశనగ పంటలను మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడిఏ మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వల్ల రసాయ ఎరువుల వినియోగం తగ్గుతుందన్నారు. రైతులకు పంటలపై అధికంగా పెట్టుబడులు వెచ్చించాల్సిన అవసరం లేకుండా అత్యధిక దిగుబడులు సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు విఎస్ఏ భరత్, ఆత్మ ఏటిఎం మౌనిక, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న ఏడిఏ

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించండి

యాడికి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం సమావేశపు భవనంలో శుక్రవారం చేనేత జౌళిశాఖ అధికారి అప్పాజీ ఆధ్వర్యంలో చేనేత ముద్ర రుణాల కొరకు కార్మికుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దాదాపు 60 మంది కార్మికులు చేనేత ముద్ర రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్నారు. కన్వీనర్ మామిళ్ల నారాయణస్వామి, తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ మల్లికార్జున, చేనేత జౌళిశాఖ అధికారి అప్పాజీకి వినతిపత్రం అందచేశారు. చేనేత కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా ముద్ర రుణాలు మంజూరు చేయాలని, నేతన్ననేస్తం కింద 24 వేల రూపాయల నుండి 48 వేల రూపాయలకు పెంచాలని, చేనేతకు ఉచిత విద్యుత్ 200యూనిట్లు ఇవ్వాలని, పవర్‌లూమ్ కార్మికులకు 500 యూనిట్ల వరకు అమలు చేయాలని, చేనేతపై ఐదు శాతం జిఎస్‌టి రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, చేనేతలకు వృత్తి రక్షణ ఉపాధి భద్రత వేతనం, గిట్టుబాటుధర, మార్కెటింగ్ సౌకర్యం కల్పించి కార్మికులు తయారు చేసిన వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్ని చేనేత కేంద్రాల్లో పట్టు రాయితీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, స్థానిక చేనేత వ్యాపారస్తులతో ప్రతి ఆరు నెలలకొకసారి సమావేశం నిర్వహించి చీరల ధరలపై చీర కూలి ధరలపై అధికారుల సమక్షంలో నిర్ణయం తీసుకోవాలని, ఆత్మ హత్యలకు పాల్పడిన చేనేత కార్మిక కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సా యం అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మి కులు పామిశెట్టి గోపి, కుళ్లాయప్ప, చింతా చంద్రశేఖర్, పురుషోత్తం, రామాంజి నేయులు, మోహన్, బషీర్, తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.



చేనేత జౌళిశాఖ అధికారికి వినతిపత్రం అందచేస్తున్న చేనేత సంఘం నాయకులు

# పల్లె సింధూర జన్మదినం ....ఊరు వాడ సంబరం



టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న టిడిపి శ్రేణులు



అభాయంజనేయస్వామి ఆల య ం వద్ద జన్మదిన వేడుకల్లో నాయకులు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 2, ప్రభాతవార్త : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరమ్మ జన్మదినం సందర్భంగా తెలుగు తమ్ముళ్ల ఊరు వాడ సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఉదయమే ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఎమ్మెల్యే సింధూరరెడ్డి కుటుంబం పేరిటి అర్చనలు, ప్రత్యేక పూజలు చేయించారు. ఆయా గ్రామ ప్రజలు, నాయకులు కార్యకర్తల నడుమ కేక్ కోసి పంచిపెట్టి ఎమ్మెల్యేకు పుట్టినరోజు వేడుకలు తెలుపుకున్నారు. బాణాసంచా పేల్చి అంబరాన్ని అంటే లా సంబరాలు నిర్వహిం చారు. మండల కేంద్రంలోని అభయాం జనేయ స్వామి ఆలయంలో నియోజ కవర్గ తెలుగుయువత అధ్యక్షుడు బూదిలి ఓబుళరెడ్డి, టిఎన్‌టియుసి నిజాం, రైతు సంఘం నాయకులు అంజన్‌రెడ్డి టిడిపి నాయకులు బూదిలి సాంబశి వారెడ్డి, మల్లికార్జున, డీలర్ జయరామి రెడ్డి, గంగిరెడ్డి, ఆర్ఎంపి కిష్ట తదిత రులు పూజలు నిర్వహించి కేక్ కోశారు. అదే విధంగా కొండకమర్ల తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో డీలర్ శమూన్ ఆధ్వ ర్యంలో రైతు మీడియా కోఆర్డి నేటర్ ఆర్ఎంపి జాకీర్ అహ్మద్, నాయకు లు డీలర్ గంగాద్రి, చెన్నరాయుడు, బాలక్రిష్ణారెడ్డి, సంగాల శ్రీనివాసులు, ఇర్షా ద్, గంగాధర్, బడిశం సురేష్, కేశవ, దారా శ్రీనివాసులు, బషీర్‌అ హ్మద్, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజినేయులుతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధిపై సర్వేను పరిశీలించిన జిల్లా అధికారులు

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

కుష్టువ్యాధిపై ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్యకర్తలు గత నెల 18 నుండి ఈ నెల2వ తేదీ వరకు చేసిన సర్వేను శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్‌కా లనీలో వున్న ఆసుపత్రిలో అనంతపురం జిల్లా కుష్టు వ్యాధి ఆఫీసర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రారంభ దశలో కేసుల ను గుర్తించి వైద్యం అందిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చున్నారు. సర్వే సక్రమంగా చేసి కొత్త కేసులను గుర్తించాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్‌రెడ్డి, పిఎంఓ నాగన్న, హెచ్ఇ నారాయణ, డాక్టర్లు శ్రీనివాసులురెడ్డి, సుమన్, యశస్విని, సయూద్, డిపిఎంఓ బాల ఓబులు, రామచంద్ర, ఎస్‌టిఎస్ సునీల్, తాడిపత్రి అర్బన్ సిఓ, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

# వేణుగోపాల్ కుటుంబసభ్యులకు ఆర్థికసాయం

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

పట్టణంలోని కాల్వగడ్డ వీధికి చెం దిన మినీ లారీ డ్రైవర్ వేణుగోపాల్ అనే వ్యక్తి పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగుళూరులో చికిత్స పొందు తున్నాడు. అయితే ఆర్థికంగా ఇబ్బందులు పడు తుండడంతో విషయం తెలుసుకున్నతాడిపత్రి భవన నిర్మాణ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం బాధితుని కుమార్తె సుస్మితకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బాలకంబగిరి, నారాయణస్వామి (తాపీమేస్త్రీ), మోహన్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

# కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో విద్యారంగం అభివృద్ధికి కేకేఆర్‌డీబీ నిధుల వినియోగం

## - తోరణగల్‌లో ఎడ్యుకాన్-2024 విద్యా సదస్సులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప

బళ్లారి, ఆగస్టు02, ప్రభాతవార్త; కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని ఏడు జిల్లాల శైక్షణిక అభివృద్ధికి కేకేఆర్‌డీబీ మండలిచే 25 శాతం నిధులను కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప తెలిపారు. పాఠశాల విద్యాశాఖ కలబుర్గి విభాగం, జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ తోరణగల్‌ల సంయుక్తాధ్వర్యంలో తోరణగల్ జందాల్ స్టీల్ ప్లాంట్ ఆవరణలోని విద్యానగర్ టౌన్‌షిప్‌లో జేమ్యాక్స్ సభాభవనంలో ఏర్పాటు చేసిన ఎడ్యుకాన్-2024 రెండు రోజుల విద్యారంగం సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని ఏడు జిల్లాల్లో వెయ్యికి పైగా ముందస్తు ప్రాథమిక పాఠశాల(ఎల్‌కేజీ స్కూళ్లు)లను ప్రారంభించినట్లు, దీంతో ప్రభుత్వ స్కూళ్లకు వచ్చే పిల్లల సంఖ్య పెరగనున్నదని, ఇప్పటికే 42,500 మంది గెస్ట్ టీచర్లను నియమించినట్లు కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని జిల్లాల్లో 11,600 మంది ఉపాధ్యాయుల్ని నియమించామని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ ఎల్‌కేజీ స్కూళ్లకు పంపేందుకు వెనుకంజ వేస్తున్నారని, ఇది విషాధకరమని, టీచర్లు కూడా విద్యార్థుల రాక కోసం ఎదురు చూస్తున్నారని, పిల్లలను తప్పనిసరిగా ఎల్‌కేజీ స్కూళ్లకు తల్లిదండ్రులు పంపేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయా పాఠశాలల ఎస్‌డీఎంసీ వారు కూడా శ్రద్ధ చూపాలని చెప్పారు. ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు నీట్, జేఈఈ తదితర ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక ఫీజులు చెలిల ంచి కాలేజీ దశలోనే శిక్షణ పొందుతున్నారు. ద్వితీయ పీయూసీ ఉత్తీర్ణులైన ప్రభుత్వ కాలేజీ విద్యార్థులకు కూడా నీట్, సీఈటీ తదితర కోర్సుల ప్రవేశానికి అవసరమైన శిక్షణ కల్పించేందుకు 25 వేల మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.12 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఎస్‌ఎస్‌ఎల్‌సీ, పీయూసీ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు తిరిగి క్లాసులకు హాజరయ్యే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపిన మంత్రి, కాలేజీల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్ని త్వరలో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. పాఠశాలల్లో చదివే పిల్లలకు మధ్యాహ్న భోజనంతో పాటు వారానికి రెండు రోజులు కోడిగుడ్డు, వేరుశనగ చిక్కీలు, అరటిపండు ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల పిల్లలకు కూడా ఇకపై వారంలో ఆరు రోజులపాటు కోడిగుడ్లను పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఇప్పటికే వారంలో రెండు రోజులు కోడిగుడ్లను పంపిణీ చేస్తుందని, మిగిలిన నాలుగు రోజులు కోడిగుడ్ల పంపిణీకి అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ముందుకొచ్చిందని, దీంతో వారమంతా పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో సుమారు 6 వేల గ్రామ పంచాయతీలు ఉండగా, రెండు గ్రామ పంచాయతీలకు ఒకటి చొప్పున 3 వేలు కర్ణాటక పబ్లిక్ పాఠశాలలను స్థాపించడం జరుగుతుందన్నారు. ఈసారి 600 స్కూళ్లను అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుంది, ఉపాధ్యాయుల నియామకానికి చర్యలు తీసుకుంటున్నట్లు విద్యాశాఖ మంత్రి తెలిపారు. ఈ సందర్భంలో కలబుర్గి డివిజన్ పాఠశాల శిక్షణ, సాక్షరతశాఖ కమిషనర్ డాక్టర్ ఆకాష్ శంకర్, జేఎస్‌డబ్ల్యూ సంస్థ అధ్యక్షుడు పి.కె.మురుగన్, సీఈఓ హర్షవర్ధన్‌నవత, ఒడ్డు గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు కె.ఎం.లింగమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తోరణగల్ జిందాల్ స్టీల్ ప్లాంట్ విద్యానగర్‌లో ఎడ్యుకాన్-2024 రెండు రోజుల శైక్షణిక సమావేశం ప్రారంభించి మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప

# ఘనంగా పింగలి వెంకయ్య జయంతి వేడుకలు



బహుమతులు ప్రధానం చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత

కదిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త

జాతీయ పతాక రూపకర్త పింగలి వెంకయ్య జయంతి వేడుకలను స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.స్మిత మాట్లాడుతూ.. పింగలి వెంక య్య దేశం మరువలేని చిర స్మరణీయుడని కొని యాడారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా, రచయితగా సైనికుడిగా భూ గర్భశాస్త్ర వేత్తగా గుర్తింపు పొందారన్నారు.

ఆయనను దేశంలోని ప్రతి పౌరు డు స్మరించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగా ధిపతి డా.వి.శంకర్, చరిత్ర విభాగాధిపతి పి.చెన్నారెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహాచారి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యల్లనూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని కోడుమూర్తి, అచ్చుతాపురం గ్రామాల్లో శుక్ర వారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజామణి ఆధ్వర్యంలో తల్లిపా ల వారోత్సవాలను నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు పట్టాల న్నారు. ఇవి బిడ్డకు అమృ తం లాంటివని వివరించారు. తల్లిపాలు సంపూర్ణ ఆహారం అన్నారు. వాటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు వుంటాయని అలాగే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు విజయలక్ష్మి, భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో ఒకేరీతి కమీషన్ జారీలోకి జారీలోకి రావాలి

## - ప్రభుత్వ రేషన్ డీలర్ల సంఘం డిమాండ్

బళ్లారి, ఆగస్టు02, ప్రభాతవార్త; ప్రభుత్వ చౌకడిపోల డీలర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి కమీషన్, ఈ-కేవైసీ డబ్బు తక్షణమే చెల్లించాలని, దేశ వ్యాప్తంగా ఒకేరీతి కమీషన్‌ను రేషన్ డీలర్లకు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రేషన్‌కార్డుదారులకు 3 లీటర్ల కిరోసిన్ పంపిణీ చేయాలని, ప్రతినెలా డీబీటీ ద్వారా కార్డుదారులకు రేషన్ పంపిణీ జరుగుతున్న మాదిరిగానే డీలర్లకు డీబీటీ ద్వారా కమీషన్ డబ్బు పంపిణీ చేయాలని కర్ణాటక రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు క్రిష్టప్ప తెలిపారు. నగరంలోని శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనా ఆయా చౌకడిపోలకు సీసీ టీవీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ స్టేల్‌లను అమర్చలేదని, కార్డుదారులకు డీబీటీ ద్వారా ఇస్తున్న డబ్బుకు బదులు చక్కెర, గోధుమలు, కందిపప్పు, వంటనూనె, ఉప్పు తదితర దిననిత్య ఆహార పదార్థాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పర్యటన చేపట్టి చౌకడిపోల డీలర్లు, వీఎస్ఎస్ఎన్ కార్యదర్శుల్ని కలిసి సమస్యలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. తమ డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బృహత్ సమావేశం జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో సంఘం జిల్లాధ్యక్షుడు మీనళ్లి తాయన్న, కార్యాధ్యక్షుడు వెంకటేష్ హెగడే, నాగరాజ్‌చవాన్ తదితరులు పాల్గొన్నారు.



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కృష్ణప్ప

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండల కేంద్రం కమలపా డు రోడ్డు, రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే ఆశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. తాడి పత్రికి చెందిన టిఎస్‌పి కమిటీ అధ్యక్షులు అనిల్‌జాషువా అన్న దాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు ప్రసాద్ తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధుల గురించి తెలుసుకుని తనవంతుగా అన్నదానం నిర్వహించాలని అనుకున్నట్లు ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వ హించినట్లు అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

